## విజయవాడ నగర పోలీస్ కమీషనర్  కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.09.01.2019.**

## <u>వరల్డ్ అంబులెన్స్ డే సందర్భంగా "సేవ్ ఎ లైఫ్" పేరుతో అంబులెన్స్ ర్యాలీని ప్రారంభించిన పోలీస్ కమీషనర్ గారు</u>

ది.09.01.2019న వరల్డ్ అంబులెన్స్‌డే సందర్భంగా మనిపాల్ హాస్పటల్ వారు సేవ్ ఎ లైఫ్ పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ దార్వకా తిరుమలరావు ఐపిఎస్ గారు ఈ కార్యక్రమాన్ని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా కమీషనర్ గారు మాట్లాడుతూ...ప్రస్తుత పరిస్థితులలో అంబులెన్స్‌లు ప్రజలకు అమోగమైన సేవలుచేస్తున్నాయి. ప్రమాదాలవలనగాని లేక ప్రమాదంలోగాని గాయపడిన వారిని, అనారోగ్యంతో బాధపడుతున్నవారికి సత్వర చికిత్స అందించడంలో అంబులెన్స్‌లు అమోగంగా సేవ చేయుచున్నాయి. అట్టి సేవచేయు సమయంలో ప్రజలు కూడా తమ వంతు భాద్యతను తెలుసుకుని అంబులెన్స్‌కు సాధ్యమైనంత వరకు దారి ఇస్తూ ఆ వ్యాదిగ్రస్తులను లేక ప్రమాదంలో గాయపడిన వ్యక్తులు ఉన్న అంబులెన్స్‌కు దారి ఇస్తూ వారి ప్రాణాలు కాపాడటంలో తమవంతు భాద్యతను నిర్వర్తించుకోవాలని, ఆ సమయంలో ఆక్షణం ప్రతి వ్యాదిగ్రస్తుడు మరియు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి అమూల్యమైన సమయంగా భావించాలని, పోలీసు వారు కూడా తమవంతు భాద్యతగా రెడ్ సిగ్నల్ పడినప్పటికి ట్రాఫిక్‌ను క్లీర్ చేస్తూ అంబులెన్స్‌లకు దారి ఇస్తూ తమవంతు భాద్యతను నిర్వర్తిస్థున్నారు అన్నారు.

ఈ కార్యక్రంలో విజయవాడ స్పెషల్ బ్రాంచ్ ఏ.డి.సి.పి శ్రీ ఎల్.టి.చంద్రశేఖర్, ట్రాఫిక్ ఏ.డి.సి.పి శ్రీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఏ.సి.పి శ్రీ ఎస్.రమేష్ బాబు, సౌత్‌జోన్ ఏ.సి.పి శ్రీ రమణమూర్తి, మనిపాల్ హాస్పటల్ సి.ఇ.ఓ శ్రీ కె.సుధాకర్, మనిపాల్ హాస్పటల్ సూపరిండెంట్ డా॥ శ్రీ చరణ్ పోలీస్ అధికారులు మరియు మనిపాల్ హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

--xx--